సాక్షి అనకాపల్లి

బుధవారం । 19 । జూలై । 2023



మీదీ ఒక బతుకేనా?

మహిళలను కించపరిచే టీడీపీ, జనసేన నేతల నీచ సంస్కృతిపై వైఎస్సార్ సీపీ మహిళా నేతలు భగ్గుమన్నారు. 8లో



శ్రీవారి సన్నిధిలో..

కొమ్మాది: రుషికొండలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారి ప్రభాకర్ దర్శించుకున్నారు.

వర్ష సూచన



అనకాపల్లి టౌన్: రాగల ఐదు రోజులు ఓ మోస్తరు వర్ష సూచన ఉందని ఆర్‌ఏఆర్‌ఎస్ వాతావరణ విభాగం శాస్త్రవేత్త ఎంజీఎస్ కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19న 30 మి.మీ, 20న 6, 21న 8, 22న 12, 23న 13 మి.మీ చొప్పున వర్షపాతం నమోదవుతుందని చెప్పారు.

న్యూస్‌రీల్

యాసిడ్ దాడుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

- పోలీస్ అధికారులకు ఎస్పీ మురళీకృష్ణ సూచన



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ మురళీకృష్ణ

అనకాపల్లిటౌన్: యాసిడ్ దాడుల నియంత్రణకు పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ ఆదేశించారు. ది పాయిజన్ యాక్ట్–1919, ఏపీ పాయిజన్(పొసెషన్, విక్రయాలు) రూల్స్–2016 మేరకు రసాయనాల విక్రయం, వినియోగంలో దుర్వినియోగం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తన కార్యాలయంలో బంగారు వర్తకులు, కళాశాలలకు సంబంధించిన లేబొరేటరీ నిర్వాహకులు, రసాయనాల విక్రయదారులతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. చట్ట నిబంధనలు, ఉల్లంఘిస్తే తీసుకునే చర్యల్ని వివరించారు. రసాయనాల అమ్మకం, కొనుగోలు విషయంలో నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే రసాయనాల విక్రయం, వినియోగంపై జిల్లా పోలీసు అధికారులు పటిష్టమైన నిఘా పెట్టారని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.వి జయభాస్కర్, డీఎస్పీ వి.సుబ్బరాజు, ఇన్‌స్పెక్టర్లు మోహనరావు, లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, అలియాస్ అహ్మద్, గణేష్ పాల్గొన్నారు.

రూ.7 కోట్లతో బొజ్జన్నకొండ అభివృద్ధి



బొజ్జన్నకొండ ఆధునికీకరణ పనుల ప్లాన్‌ను పరిశీలిస్తున్న ఎంపీ సత్యవతి

అనకాపల్లి టౌన్: శంకరం గ్రామంలో బొజ్జన్నకొండను మంగళవారం ఎంపీ సత్యవతి పురావస్తుశాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో బౌద్ధారామ పురాతన కట్టడాలు, పర్యాటక కట్టడాల అభివృద్ధికి కేంద్రం రూ.52.34 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. దీనిలో భాగంగా బొజ్జన్నకొండకు రూ.7 కోట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. అంతకుముందు పురావస్తుశాఖ అధికారులు కొండ ఆధునికీకరణ తుది నమూనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస్ పాణి, ఈఈ వెంకటరమణ, ఇరిగేషన్ ఏఈ హనుమంతరావు, ఏలేరు కాలువ డిప్యూటీ ఈఈలు వసంత, శ్రీచరణ్, పంచాయతీరాజ్ ఏఈ వేణుగోపాల్, ఆర్కియాలజీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయి చెస్ పోటీలకు ఎంపిక రేపు

ఎస్.రాయవరం: ఈ నెల 20న జిల్లా స్థాయి చెస్ పోటీలకు ఎస్.రాయవరంలో ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి అమలకంటి శ్రీనివాసరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను విజయనగరంలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించనున్నట్టు పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనాలనుకునేవారు బుధవారం(ఈ నెల 19)లోగా apchess.org వెబ్‌సైట్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9949996908 నంబర్లో సంప్రదించవచ్చన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌లో స్వర్ణ పతకాలు



పతకాలు సాధించిన చిన్నారులను అభినందిస్తున్న సీఐ గణేష్

నర్సీపట్నం: రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో నర్సీపట్నానికి చెందిన క్రీడాకారులు స్వర్ణ పతకాలు సాధించారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో ఈ నెల 16న జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ఆర్.పి.మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నుంచి క్రీడాకారులు పాల్గొని, నాలుగు స్వర్ణ పతకాలు, రెండు రజత పతకాలు సాధించారు. ఆర్.హేమంత్ కటాస్ విభాగంలో స్వర్ణం, ఫైట్‌లో రజత పతకం సాధించగా, ఎ.కె.మనోజ్‌కుమార్ కటాస్‌లో స్వర్ణం, కుముటి విభాగంలో రజతం, వై.అనన్య, జి.లిఖిత్‌రామ్‌లు స్వర్ణ పతకాలు గెలుచుకున్నారు. వీరిని పట్టణ సీఐ ఎస్.గణేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్షల్ ఆర్ట్స్ చైర్మన్ వెలగా నారాయణరావు, కోచ్ ప్రసాద్ పాల్గొన్నారు.

పంటలకు రక్ష.. భూసార పరీక్ష

నేలను నమ్ముకుని బతికే రైతుకు నేల స్వభావం, భూసారం తెలుసుకోవడం కీలకం. గతంలో ఆ సౌకర్యాల్లేవు. సీఎం జగన్ నేతృత్వంలోని రైతు ప్రభుత్వంలో ఆర్బీకేల ద్వారా గ్రామాల్లోనే భూసార పరీక్షలకు నమూనాలు సేకరిస్తున్నారు. అసంబద్ధ రసాయన ఎరువుల ద్వారా క్షీణించిన భూసారాన్ని ముందుగానే అంచనా వేసి, అందుకు అనుగుణంగా చర్యలకు ఆర్బీకే సిబ్బంది సాయపడుతున్నారు. భూసార పరీక్షలతో అన్నదాతలకు భరోసా కల్పిస్తున్నారు.

- మట్టి నమూనాలకు 13 రకాల పరీక్షలు
- అధిక దిగుబడి, ఎరువులు, పెట్టుబడి ఆదా
- జిల్లాలో 10 వేల భూసార పరీక్షలు లక్ష్యం



పొలంలో మట్టి నమూనా సేకరణ



ల్యాబ్‌లో మట్టి నమూనాలను పరీక్షిస్తున్న సిబ్బంది

సాక్షి, అనకాపల్లి: సాగు భూమిలో సారం ఎల్లప్పుడూ ఒకేలా ఉండదు. పంటలో వాడే రసాయనాలు, ఎరువులతో భూమిలో చాలా మార్పులు జరుగుతాయి. వాటిని ముందుగానే గుర్తించి, సారం పెంచే చర్యలతోపాటు, ఏ పంటకు అనుకూలమో.. నిర్ణయించేందుకు భూసార పరీక్షలు కీలకం. భూసార పరీక్షకు అవసరమైన మట్టినమూనా సేకరణకు ఆలస్యం చేయవద్దని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెప్తున్నారు. దీంతోపాటు జిల్లాలో కనీసం 10 వేల భూసార పరీక్షలు నిర్వహించాలన్న లక్ష్యంతో వ్యవసాయ సిబ్బంది సన్నద్ధమయ్యారు. ఇప్పటికే ఆర్బీకేల ద్వారా జిల్లాలో 4,380 మట్టి నమూనాలను సేకరించారు. వాటిని అనకాపల్లి ఆర్‌ఏఆర్‌ఎస్‌లో గల సాయిల్ టెస్ట్ ల్యాబ్‌కు చేర్చారు.

నమూనా తీసే విధానం

నమూనా తీసేచోట నేలపై ఆకులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. నేలపై నాగలి చోలు లోతున మట్టిని తీసుకోవాలి. నేలపై ఆంగ్ల అక్షరం 'వి'ఆకారంలో 6–9 అంగుళాల లోతున గుంత తవ్వి, పై నుంచి కింది వరకు మట్టిని తీసుకోవాలి. ఇలా 10 నుంచి 12 చోట్ల మట్టిని సేకరించి గోనెపై వేసి కలిపాలి. దాన్ని నాలుగు సమ భాగాలుగా చేసి అందులో ఒకటి, నాలుగు భాగాలలో సుమారు అర కిలో మట్టిని సేకరించాలి. నమూనా సేకరించేప్పుడు మట్టి రంగు, నేల రకం, మెరక పల్లాలను అనుసరించి నమూనాలు తీసుకోవాలి. ఐదు ఎకరాలకు ఒక నమూనా చొప్పున సేకరిస్తారు. చేను దున్నిన తరువాత, ఎరువు వేయక ముందు మట్టిని సేకరించాలి. అదే మాగాణి భూముల్లో అయితే నీరు పెట్టక ముందే నమూనా తీయాలి.

సూక్ష్మ పోషకాల లభ్యత

ఖరీఫ్ సమయంలో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షల ఆధారంగా భూ యాజమాన్య చర్యలు తీసుకోవాలి. దీంతో ఎరువులు సమర్థంగా, పొదుపుగా వినియోగించి భూసారాన్ని కాపాడుకోవచ్చు. రైతుల పొలాల్లో సేకరించిన మట్టి నమూనాలకు 13 రకాల పరీక్షలు నిర్వహిస్తారు. మట్టి పీహెచ్(ఉదజని సూచిక), లవణ సూచిక (ఈసీ), సేంద్రియ కర్బనం(ఓసీ), స్థూల పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాషియం, ఐరన్, జింక్, మాంగనీస్, కాపర్, బొరాన్, సల్ఫర్ పరీక్షలు చేస్తారు. ఇవన్నీ సమతుల్యతలో ఉంటేనే అధిక దిగుబడులు వస్తాయి. భూమిలో చౌడు, సున్నం గుణాలు, విష పదార్థాల కలయికను గుర్తించి చర్యలు తీసుకోవచ్చు.

ల్యాబ్ సూచనలు పాటించాలి

భూసార ఫలితాల్లో మట్టికి ఉదజని సూచిక 6.5–7.5 మధ్య ఉండి, అన్ని పోషకాలు సమృద్ధిగా ఉంటే వాటిని తటస్థ భూములుగా పరిగణించి విరుగుడుగా సున్నం వేస్తే సరిపోతుంది. పీహెచ్ 8 కంటే ఎక్కువగా ఉంటే క్షార భూములుగా పరిగణించి, జిప్సం వంటి పోషకాల్ని వినియోగించాలని అధికారులు సూచిస్తున్నారు. 6.5 కంటే తక్కువ ఉంటే అమ్ల ఎరువులు వేసుకోవాలి. నేలలో భాస్వరం స్థాయి కూడా కీలకం. భాస్వరం ఎక్కువ ఉంటే మొక్కకు జింక్, ఇనుము అందకుండా చేస్తాయి. పంట పండక ముందే ఎర్రగా కనిపిస్తుంది. మట్టి నమూనా ఫలితాలాధారంగా వ్యవసాయ శాస్త్రవేత్తలిచ్చే సూచనల మేరకు ఎరువులు ఉపయోగించాలి.

ఆర్బీకేల వారీగా భూసార పరీక్షలు



రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల చెంతనే అన్ని సేవలు అందుతున్నాయి. ఇప్పటికే ఆర్బీకేల ద్వారా శాఖాపరంగా ప్రతి గ్రామంలో అవగాహన కార్య క్రమాలు నిర్వహించాం. భూసార పరీక్షలపై సిబ్బందికి శిక్షణ ఇచ్చాం. వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు రైతులు తమ పొలాల్లో మట్టి నమూనాలు తీసి భూసార పరీక్షలు చేయించుకోవాలి. ప్రయోగశాల నుంచి ఫలితాలను బట్టి నేలకు అవసరమైన స్థూల పోషకాలను అందిస్తే నాణ్యమైన దిగుబడులు సాధించే అవకాశం ఉంది.

– బి. మోహనరావు, జిల్లా వ్యవసాయాధికారి

డీసీసీబీ చైర్మన్‌గా కోలా గురువులు

- విధేయతకు పట్టం



సాక్షి, విశాఖపట్నం: విశాఖపట్నం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్‌గా కోలా గురువులు నియమితులయ్యారు. మూడేళ్లుగా కొనసాగుతున్న ప్రస్తుత చైర్‌పర్సన్ చింతకాయల అనిత పదవీ కాలం ఇటీవల ముగిసింది. దీంతో ఆ స్థానంలో గురువులను నియమిస్తూ వ్యవసాయం, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఈ పదవిలో ఆరు నెలలు లేదా తదుపరి ఎన్నికలు జరిగే వరకు కొనసాగుతారని పేర్కొన్నారు. తొలుత 2008లో ప్రజారాజ్యం పార్టీతో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన 2009 అసెంబ్లీ ఎన్నికల్లో విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ తర్వాత వైఎస్సార్‌సీపీ ఆవిర్భావంతో ఆ పార్టీలో చేరి 2014లో అదే నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి ఓటమి చెందారు. అయినప్పటికీ నిరాశ చెందకుండా పార్టీ పటిష్టతకు కృషి చేశారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక 2020లో గురువులు రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. అప్పట్నుంచి ఆయన ఈ పదవిలో కొనసాగుతున్నారు. మార్చిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్యే కోటా కింద అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ప్రకటించింది. అయితే ఒక్క ఓటు తేడాతో ఆయన ఓటమి చెందారు. వివాద రహితునిగా పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి గురువులకు ప్రతిష్టాత్మక డీసీసీబీ చైర్మన్ పదవిని కట్టబెట్టింది. విధేయతకు పట్టం కట్టింది.

చిరు వ్యాపారులకు చేదోడు



జగనన్న తోడు చెక్కును లబ్ధిదారులకు అందిస్తున్న కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, ఎంపీ డాక్టర్ సత్యవతి, ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్

- జిల్లాలో 17,314 మందికి 'జగనన్న తోడు'
- రూ.18.64 కోట్ల వడ్డీ లేని రుణాల విడుదల

తుమ్మపాల: చిరు వ్యాపారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 'జగనన్న తోడు' ఆర్థిక సాయం ఏడో విడత సొమ్మును మంగళవారం విడుదల చేశారు. జిల్లాలో 17,314 మంది లబ్ధిదారులకు రూ.18.64 కోట్ల వడ్డీ లేని రుణాలను అందించినట్లు కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి చెప్పారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 'జగనన్న తోడు' ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలకు విడుదల చేయగా.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీసీ హాలు నుంచి కలెక్టర్‌తోపాటు ఎంపీ డాక్టర్ బి.వి.సత్యవతి, నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర గణేష్ తదితరులు వీక్షించారు. జగనన్న తోడు ఏడో విడత కింద రూ.18 కోట్ల 64 లక్షల 60 వేల రుణ మొత్తంతోపాటు, 6,998 మంది జగనన్న తోడు లబ్ధిదారులకు వడ్డీ జమ కింద రూ.16,63,759ల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆరు విడతలుగా 1,07,787 మందికి రూ.110.20 కోట్లు అందించగా, ఏడో విడత 17,314 మందికి రూ.18.64 కోట్ల లబ్ధి చేకూరిందని చెప్పారు. మొత్తం 1,25,101 మందికి రూ.128.8 కోట్ల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. సంప్రదాయ కళాకారులతోపాటు చిరు వ్యాపారులు, వీధి వ్యాపారుల ఆదాయాన్ని స్థిరీకరించి మెరుగైన ఆదాయాలు పొందాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న తోడు పథకం ద్వారా రూ.10 వేల సున్నా వడ్డీ రుణాలను అందిస్తుందన్నారు. ఈ పథకంలో లబ్ధి పొంది అనేక మంది వారి వ్యాపారాలను మెరుగుపరుచుకున్నారని అన్నారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ భీశెట్టి వరాహ సత్యవతి, డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి, మెప్మా పీడీ సరోజిని, శంకరం గ్రామ సర్పంచ్ పసుపులేటి లక్ష్మి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అందుబాటులో ఎరువులు

- ఆర్బీకేలు, కోఆపరేటివ్ సొసైటీలకు తొలి ప్రాధాన్యం
- ఎరువుల కంపెనీలకు జేసీ జాహ్నవి ఆదేశం



తుమ్మపాల: జిల్లాలో 2500 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ నిల్వలు ఉంచాలని ఐఎఫ్‌ఎఫ్‌సీవో కంపెనీ ప్రతినిధులను జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఎరువుల కంపెనీల ప్రతినిధులతో మంగళవారం ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని ఎరువుల కంపెనీలు తమ ఉత్పత్తులను మొదటి ప్రాధాన్యతగా రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకేలు), కోఆపరేటివ్ సొసైటీలకు పంపిణీ చేయాలన్నారు. నెలవారీ ప్రణాళిక ప్రకారం ఎరువుల సరఫరా కచ్చితంగా చేయాలన్నారు. జిల్లాలో పూర్తిస్థాయిలో ఎరువులు అందుబాటులో ఉండాలన్న ప్రభుత్వ ఆదేశాలను అందరూ పాటించాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి బి.మోహనరావు, డివిజన్ సహాయ సంచాలకులు పాల్గొన్నారు.

పోలీసింగ్‌పై కేంద్ర ఇంటెలిజెన్స్ ఆరా

- ఎక్స్‌లెన్స్ అవార్డుకు జిల్లాలో మూడు స్టేషన్ల పరిశీలన
- కశింకోటలో పర్యటించిన కేంద్ర ఇంటిలిజెన్స్ అధికారి



ఎస్‌ఐ ఆదినారాయణరెడ్డి నుంచి వివరాలు సేకరిస్తున్న కేంద్ర ఇంటెలిజెన్స్ అధికారి అవినాష్‌శర్మ

కశింకోట: కేంద్ర ఇంటిలిజెన్స్ అధికారి అవినాష్‌శర్మ మంగళవారం కశింకోట పోలీసు స్టేషన్ పనితీరును సమగ్రంగా పరిశీలించారు. కేంద్ర హోం శాఖ ద్వారా ప్రతి రాష్ట్రంలో సమర్థవంతంగా పనిచేస్తున్న మూడు పోలీసు స్టేషన్లను ఎంపిక చేసి ఈ ఏడాది అక్టోబర్ నెలలో కేంద్ర ఎక్స్‌లెన్స్ అవార్డు ఇవ్వనున్నారు. ఇందు కోసం ప్రాథమిక పరిశీలనకు జిల్లాలో మూడు పోలీసు స్టేషన్ల పనితీరును పరిశీలించాలని నిర్ణయించారు. ఇందుకు అనకాపల్లి టౌన్, కశింకోట, పరవాడ పోలీసు స్టేషన్లను ఎంపిక చేశారు. దీనిలో భాగంగా ఢిల్లీ నుంచి వచ్చిన ఇంటిలిజెన్స్ అధికారి నేతృత్వంలోని బృందం స్థానిక పోలీసు స్టేషన్‌ను పరిశీలించింది. పోలీసింగ్ నిర్వహణ, క్రైం రేటు, నేరాల అదుపు, ఫిర్యాదీలకు లభిస్తున్న గౌరవం, వారికి సమకూరుస్తున్న సౌకర్యాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ఎస్సీ, ఎస్టీ కేసులు, మహిళా కేసుల పురోగతి, పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రజల రక్షణకు తీసుకుంటున్న చర్యలు, సీసీ కెమెరాల వినియోగం తదితర 160 అంశాలను పరిశీలించారు.

ఎస్‌ఐ ఎ.ఆదినారాయణరెడ్డి, ఇద్దరు కానిస్టేబుళ్ల నుంచి వివరాలు సేకరించారు. ప్రజల్లోకి కూడా వెళ్లి పోలీసు స్టేషన్, సిబ్బంది పనితీరుపై రహస్యంగా ఆరా తీసినట్లు సమాచారం. జిల్లాలోని మూడు పోలీసు స్టేషన్ల పరిశీలన తర్వాత పనితీరు బాగున్న ఒక స్టేషన్‌ను రాష్ట్ర స్థాయిలో పరిశీలనకు సిఫార్సు చేస్తారు. అక్కడ ఎంపికైన మూడు స్టేషన్లకు కేంద్ర ఎక్స్‌లెన్స్ పురస్కారం అందజేయనున్నట్లు అధికారిక వర్గాల సమాచారం.

కేజీహెచ్‌లో ఆరోగ్యశ్రీకి ప్రాధాన్యం

మహారాణిపేట : కింగ్ జార్జి ఆస్పత్రిలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలు మెరుగుపరచాలని సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద్ కోరారు. ఆరోగ్యశ్రీపై విభాగాధిపతులతో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ ద్వారా చేస్తున్న సేవలు, శస్త్ర చికిత్సల సంఖ్య పెంచాలని సూచించారు. దీని ద్వారా కేజీహెచ్‌కు ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ జూన్‌లో ఆరోగ్యశ్రీ ద్వారా రూ. నాలుగు కోట్ల ఆదాయం లభించిందని, ఆదాయం పెరిగితే ఆస్పత్రి అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. సమావేశంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ రాధాకృష్ణన్, ఎ.పద్మజ, పలువురు విభాగాధిపతులు, ఆర్‌ఎంవోలు, ఇతర సీనియర్ వైద్యులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు భూసేకరణ

- భవన యజమానుల కోరిక మేరకు ప్రభుత్వ నిర్ణయం
- నర్సీపట్నంలో అధికార యంత్రాంగం సమాయత్తం



నర్సీపట్నం మెయిన్ రోడ్డు

నర్సీపట్నం: భూసేకరణ ద్వారా మెయిన్ రోడ్డు విస్తరించేందుకు అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. టీడీఆర్ బాండ్లు వద్దని, నష్టపరిహారం చెల్లించాలని భవన యజమానులు కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. భవన యజమానుల అభ్యర్థన మేరకు భూసేకరణ ద్వారా నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయమై మంగళవారం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, మున్సిపల్, రెవెన్యూ అధికారులు అనకాపల్లిలో కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టితో సమావేశమయ్యారు. భూసేకరణకు కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. భూసేకరణకు నోటిఫికేషన్ ఇచ్చేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. జిల్లాలో నర్సీపట్నం శరవేగంగా అభివృద్ధి చెందుతున్నా.. గత పాలకులు పట్టించుకోకపోవడంతో ఆరు దశాబ్దాల నుంచి మెయిన్ రోడ్డు విస్తరణకు నోచుకోలేదు. నర్సీపట్నం అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేయించారు. గత ఏడాది డిసెంబర్‌లో రోడ్డు విస్తరణ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. భవన యజమానులు 80 అడుగులకు విస్తరించాలని, టీడీఆర్ బాండ్లు కాకుండా నష్టపరిహారం నగదు రూపంలో చెల్లించాలని భీష్మించారు. వంద అడుగుల రోడ్డు విస్తరణకు సహకరించాలని అనేక దఫాలు సమావేశాలు ఏర్పాటు చేసి అధికారులు కోరినప్పటికీ భవన యజమానులు మెట్టు దిగలేదు. కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో భూసేకరణ ద్వారానే రోడ్డు విస్తరణ చేపట్టేందుకు అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది.

నేడే స్టాండింగ్ కమిటీ ఎన్నిక

- 10 స్థానాలకు పోలింగ్
- ఏర్పాట్లు పూర్తి చేసిన యంత్రాంగం
- బరిలో వైఎస్సార్ సీపీ నుంచి 10 మంది, టీడీపీ నుంచి 10 మంది..
- బలాబలాలు బట్టి వైఎస్సార్ సీపీదే పైచేయి



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ హరి వెంకట కుమారి

డాబాగార్డెన్స్: మహా విశాఖ నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ(స్థాయీ సంఘం) ఎన్నిక బుధవారం జరగనుంది. కౌన్సిల్ హాలులో మేయర్ హరి వెంకట కుమారి అధ్యక్షతన ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుంది. అనంతరం ఓట్ల లెక్కింపు, ఫలితాలను ప్రకటిస్తారు. స్టాండింగ్ కమిటీలో 10 స్థానాల కోసం వైఎస్సార్ సీపీ నుంచి 10 మంది, టీడీపీ నుంచి 10 మంది కార్పొరేటర్లు పోటీ పడతున్నారు. జీవీఎంసీలో సింహభాగం వైఎస్సార్ సీపీ సభ్యులు ఉండడంతో అన్ని స్థానాలూ కైవసం చేసుకునే అవకాశం ఉంది. గెలుపు అవకాశాలు లేనప్పటికీ.. ఉనికి చాటుకునేందుకు తెలుగుదేశం తమ కార్పొరేటర్లను బరిలో దింపింది. జీవీఎంసీలో మొత్తం 98 సీట్లకు గాను వైఎస్సార్ సీపీ నుంచి 58 మంది కార్పొరేటర్లు ఎన్నికయ్యారు. ముగ్గురు స్వతంత్రులు, ముగ్గురు టీడీపీకి చెందిన కార్పొరేటర్ల మద్దతు వైఎస్సార్ సీపీకి ఉంది. టీడీపీకి 26 మంది కార్పొరేటర్లుండగా, జనసేనకి ముగ్గురు కార్పొరేటర్లతో పాటు ఓ స్వతంత్ర అభ్యర్థి(కందుల నాగరాజు) బలం ఉంది. ఇక సీపీఐ, సీపీఎం, బీజేపీ నుంచి ఒక్కొక్కరు విజయం సాధించారు. 21వ వార్డు కార్పొరేటర్ వంశీకృష్ణ శ్రీనివాస్ ఎమ్మెల్సీగా నియమితులైన సంగతి తెలిసిందే. అక్కడ ఎన్నిక జరగాల్సి ఉంది.

ఒక్కో కార్పొరేటర్‌కు 10 ఓట్లు..

ఎమ్మెల్సీ ఎన్నిక మాదిరిగా స్థాయీ సంఘం ఎన్నికలు జరగనున్నాయి. అయితే ప్రాధాన్యత ఓట్లు అనేవి ఉండవు. ఒక్కో కార్పొరేటర్‌కు 10 ఓట్లు ఉంటాయి. ఒకే బ్యాలెట్ పేపర్‌పై వైఎస్సార్ సీపీ, టీడీపీ చెందిన 20 మంది అభ్యర్థుల పేర్లుంటాయి. వారికి నచ్చిన అభ్యర్థి పేరు ముందు టిక్ పెట్టి ఓటు వేయాలి. ఓ కార్పొరేటర్ ఒక అభ్యర్థికి ఒక ఓటు చొప్పున 10 మందికి 10 ఓట్లు వేయాల్సి ఉంటుంది. 11వ ఓటు వేస్తే చెల్లనదిగా పరిగణిస్తారు. 48 ఓట్లు వస్తే విజేతగా ప్రకటిస్తారు.

బరిలో నిలిచింది వీరే..

- వైఎస్సార్ సీపీ నుంచి అక్కరమాని పద్మ, గుడ్ల విజయసాయి, ఉరుకూటి నారాయణరావు, కోడిగుడ్ల పూర్ణిమ, కంటిపాము కామేశ్వరి, చల్లా రజని, బల్లా లక్ష్మణరావు, భూపతిరాజు సుజాత, బట్టు సూర్యకుమారి, పీలా లక్ష్మీ సౌజన్య
- టీడీపీ నుంచి గోడి విజయలక్ష్మీ, నొల్లి నూకరత్న, పిసిని వరహా లక్ష్మీనరసింహ, పిల్లా మంగమ్మ, బల్ల శ్రీనివాసరావు, బొమ్మిడి రమణ, మద్దెల రామలక్ష్మీ, ముక్కా శ్రావణి, శరగడం రాజశేఖర్, గంధం శ్రీనివాసరావు

వామపక్షాలు ఓటింగ్‌కు దూరం

సీపీఎం నుంచి కార్పొరేటర్ గంగారావు, సీపీఐ నుంచి ఏజే స్టాలిన్ ఎన్నికలో పాల్గొనడం లేదని ఇప్పటికే ప్రకటించారు. జనసేన మంగళవారం రాత్రి వరకు నిర్ణయం ప్రకటించలేదు.

మాక్ పోలింగ్

వైఎస్సార్ సీపీకి సంబంధించి మంగళవారం నగరంలోని ఓ హోటల్‌లో మాక్ పోలింగ్ నిర్వహించినట్లు ఆ పార్టీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచనలు, పార్టీ రీజినల్ కో–ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి ఆదేశాలతో మాక్ పోలింగ్ నిర్వహించినట్లు చెప్పారు. మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ కె.సతీష్ తదితరులు పాల్గొని కార్పొరేటర్లకు పలు సూచనలు చేశారు.

రంగా ఆశయాలు యువతకు స్ఫూర్తి



రంగా విగ్రహావిష్కరణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, విజయవాడ మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధ

- ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధ
- చోడవరంలో ఘనంగా రంగా విగ్రహావిష్కరణ

చోడవరం: వంగవీటి మోహన్ రంగా ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, విజయవాడ మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధ అన్నారు. చోడవరం శివారు అన్నవరంలోని వంగవీటి మోహన్ రంగా యువసేన ఆధ్వర్యంలో మంగళవారం రంగా విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. నిలువెత్తు విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన ఓపెన్‌టాప్ వ్యాన్‌పై ఉంచి చోడవరం మండలం వెంకన్నపాలెం జంక్షన్ నుంచి వందలాది మందితో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గోవాడ, అంబేరుపురం, గజపతినగరం జంక్షన్, చోడవరం కొత్తూరు జంక్షన్ మీదుగా అన్నవరం రామాలయం వరకు బైక్ ర్యాలీ చేశారు. అక్కడ నిర్మించిన దిమ్మపై రంగా నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని వంగవీటి రాధ, కరణం ధర్మశ్రీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపుల ఐక్యతకు రంగా ఎంతగానో కృషి చేశారన్నారు. కాపులతోపాటు అన్ని కులాలకు అండగా ఉండేవారని, ఆయన ఎదుగుదలను జీర్ణించుకోలేని కొందరు ఆయనను హత్య చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, బత్తుల తాతయ్యబాబు, కోట్ని బాలాజీ, పుల్లేటి వెంకట్రావు, వైఎస్సార్‌సీపీ మండల యూత్ అధ్యక్షుడు పుల్లేటి వెంకటేష్, పుల్లేటి సతీష్, అన్నవరం యూత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

అనకాపల్లిటౌన్ : మండలంలో ఊడేరు గ్రామం మీదుగా గంజాయి అక్రమ రవాణాపై మంగళవారం గ్రామీణ పోలీసులు దాడి చేసి రెండున్నర కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ అందించిన వివరాలిలా ఉన్నాయి. ముందస్తు సమాచారంతో గ్రామానికి చేరుకొని విజయవాడ కృష్ణలంకకు చెందిన మోహిత్ జోషి బ్యాగ్‌ను తనిఖీ చేయగా గంజాయి బయటపడినట్టు ఎస్ఐ చెప్పారు. ఈ మేరకు నిందితుడ్ని అదుపులోకి తీసుకొని విచారించగా మరో ముగ్గురు వ్యక్తులు ఉన్నారని, వారు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు చెప్పారు.

ఒక్కరికే రెండు ఉద్యోగాలపై ఫిర్యాదు

రావికమతం: మండలంలోని కొత్తకోట గ్రామానికి చెందిన ఎత్తుల లక్ష్మి ఆశ కార్యకర్తగానూ, వెలుగు వీవోఏగానూ విధులు నిర్వర్తిస్తున్నారని, పలుమార్లు ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోలేదని ఏపీఎం తిలక్ తీరుపై కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టికి ఎంపీటీసీ పూడి దేవా మంగళవారం ఫిర్యాదు చేశారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం దృష్టికి తీసుకురాగా ఆమెను ఏడాది కిందటే వెలుగు వీవోఏగా తొలగించామని ఏపీఎం బదులిచ్చారన్నారు. ఇప్పటికీ ఆమె డ్వాక్రా సంఘాల సమావేశాల్లోనూ బ్యాంకు రుణాల సమయంలోనూ వీవోఏగా వ్యవహరిస్తుందని అందులో పేర్కొన్నారు. దీనిపై వెలుగు ఏపీఎంను సంప్రదించగా ఎత్తుల లక్ష్మిని ఏడాది క్రితమే తొలగించామని, వేరొకరు లేకపోవడంతో గ్రూపు సభ్యులు ఆమెతో పనులు చేయిస్తున్నారని తెలిసిందన్నారు. ఆ స్థానానికి ఇంటర్ చదివి, స్థానిక కోడలైన వారు దరఖాస్తు చేసుకుంటే నియమిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

బైక్ ఢీకొట్టి హెడ్ కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు

నాతవరం: స్థానిక పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ అప్పారావుకు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయని ఎస్ఐ డి.లక్ష్మీనారాయణ మంగళవారం తెలిపారు. ఆయన సోమవారం సాయంత్రం వైజాగ్ వెళ్లారన్నారు. అక్కడ మధురవాడ వద్ద రోడ్డుపై నడిచి వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన బైక్ బలంగా ఢీకొట్టిందన్నారు. ఈ ప్రమాదంలో తలకు ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలు కావడంతో ప్రైవేటు ఆస్పత్రికి తరలించారన్నారు.

నేడు ఏఎంసీ శతాబ్ది కార్యక్రమాలు

మహారాణిపేట: ఆంధ్రా వైద్య కళాశాల వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటలకు ఆర్.కె.బీచ్‌రోడ్డులో బీచ్‌వాక్, ఫ్లాష్ మాబ్, హెల్త్ చెకప్, ఆస్పత్రిలో మార్చ్‌పాస్ట్, పతాక ఆవిష్కరణ, 100 మంది వైద్య విద్యార్థుల రక్తదానం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏఎంసీ ప్రిన్సిపాల్ ఎ.బుచ్చిరాజు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి వైద్య విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం ఏఎంసీ మాజీ ప్రిన్సిపాళ్లు డాక్టర్ జి.నిర్మల, డాక్టర్ శశిప్రభలను సన్మానిస్తున్నట్లు పేర్కొన్నారు.

మహిళలను కించపరిచే మీదీ ఒక బతుకేనా?

- అనిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలి
- చంద్రబాబు, లోకేష్, పవన్ ఫ్లెక్సీలు దహనం చేసిన వైఎస్సార్ సీపీ మహిళా నేతలు



చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ ఫ్లెక్సీని చెప్పులతో కొడుతున్న వైఎస్సార్ సీపీ మహిళా నేతలు

సీతమ్మధార: టీడీపీ నాయకురాలు అనిత చేసిన వ్యాఖ్యలపై వైఎస్సార్ సీపీ మహిళా నేతలు భగ్గుమన్నారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద పార్టీ మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జి పీలా వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ నేతలు ఆందోళన చేపట్టారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ ఫ్లెక్సీని దహనం చేశారు. ఈ సందర్భంగా మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మాట్లాడుతూ మహిళలను కించపరిచే సంస్కృతి వైఎస్సార్ సీపీలో లేదన్నారు. ఎమ్మెల్సీ, రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వరుదు కల్యాణి మాట్లాడుతూ మహిళలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేసే అనైతిక సంస్కృతి చంద్రబాబుదేనన్నారు. ఎన్టీఆర్‌ను పదవి నుంచి తప్పించే సమయంలో కూడా మహిళను అడ్డం పెట్టుకున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ భారతమ్మను విమర్శిస్తే ఉపేక్షించేది లేదని అనితను హెచ్చరించారు. చంద్రబాబు దర్శకత్వంలోనే అనిత మాట్లాడుతున్నారని.. ఆమె తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. కుళ్లు రాజకీయాలకు పాల్పడుతున్న చంద్రబాబుకి, ఐటీడీపీ ద్వారా మహిళలను ట్రోల్స్ చేస్తున్న లోకేష్‌కి చెప్పులు చూపించాలని హితవు పలికారు. జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ సీఎం జగన్ హయాంలో మహిళలకు రాజకీయ ప్రాధాన్యం పెరిగిందన్నారు. దళిత సామాజిక వర్గాన్ని అడ్డం పెట్టుకుని అనిత రాజకీయం చేస్తే.. అన్ని వర్గాల నుంచి తిరుగుబాటు తప్పదన్నారు.

జోనల్ ఇన్‌చార్జి పీలా వెంకటలక్ష్మి మాట్లాడుతూ తమ వద్ద బ్రాండెడ్ చెప్పులు ఉన్నాయనే విషయం గుర్తు పెట్టుకోవాలని టీడీపీ నేతలను హెచ్చరించారు. కార్పొరేషన్ చైర్మన్లు చొక్కాకుల లక్ష్మి, మాధవి వర్మ, అనూష, రోజా రాణి, ధనలత, శిరీషా, కార్పొరేటర్ శశికళ, నేతలు పేడాడ రమణి కుమారి, వరలక్ష్మి, బి.లక్ష్మి, గౌషియా, అమ్మాజీ, లలిత కుమారి, విజయలక్ష్మి, సుశీల, రమాదేవి, షాకినా, వెంకటలక్ష్మి, భాను, కాకి పద్మ, బంగారమ్మ, పరివిన్, జగదీశ్వరి, శ్రీదేవి, రమణి, ఉమా, మున్నీషా, డి.లక్ష్మి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే అనితవి నీచ రాజకీయాలు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అనురాధ

- వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అనురాధ

అనకాపల్లి టౌన్: సాటి మహిళలను కించపరిచే విధంగా టీడీపీ మాజీ ఎమ్మెల్యే అనిత వ్యాఖ్యానించడంపై వైఎస్సార్‌సీపీ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక రింగ్‌రోడ్డు వద్ద పార్టీ కార్యాలయంలో మంగళవారం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ మాట్లాడుతూ పార్టీ పరంగా సీఎం జగన్, భారతిలను ఉద్దేశించి ప్రసార మాధ్యమాల్లో అనిత ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. గత టీడీపీ హయాంలోని అసెంబ్లీ సమావేశంలో అప్పటి ప్రతిపక్ష ఎమ్మెల్యే రోజాను మార్షల్స్‌తో బయటకు నెడితే, ఎందుకు ఖండించలేదంటూ ప్రశ్నించారు. సోషల్ మీడియాలో షర్మిల్‌పై వచ్చిన అవమానకర వ్యాఖ్యలపై ఎందుకు స్పందించలేదన్నారు. ఈ రోజు నీ వరకు వచ్చేసరికి ధర్నాలు, సభలంటూ పరుగులు తీయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆరోజు స్పందించి ఉంటే ఈరోజు వైఎస్సార్‌సీపీ నాయకులు ఆమె వెనుక ఉండి పోరాడేవారన్నారు. తెలుగు మహిళ అంటే పార్టీలకతీతంగా మాట్లాడి న్యాయం చేయాలన్నారు. అంతేగానీ సాటి మహిళలను విమర్శించే నీచ రాజకీయాలు మానుకోవాలని హితువు పలికారు. టీడీపీ అధికారంలోకి రావాలని ఎన్ని కుయుక్తులు పన్నినా ఇక్కడ పప్పులు ఉడకవన్నారు. రాష్ట్ర ప్రజలు జగనన్న పాలనను మరోసారి కోరుకుంటున్నారని చెప్పారు. టీడీపీ దొంగ మేనిఫెస్టోను వారు నమ్మే స్థితిలో లేరన్నారు. ప్రభుత్వం మహిళలకు దిశ చట్టాన్ని తీసుకువచ్చిందని, కేంద్రంలో అమలు చేసే విధంగా కృషి చేసేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఎల్.సుజాత, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ భీశెట్టి వరహా సత్యవతి, మార్కెట్ కమిటీ చైర్మన్ పలకా యశోద, సింహాలం దేవస్థానం బోర్డు డైరెక్టర్ జనపరెడ్డి శేషారత్నం, లక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నీటిపల్లి లక్ష్మి, మత్రిపల్లి శోభ పాల్గొన్నారు.

హుండీ ఆదాయాన్ని బొక్కేస్తున్న టీడీపీ నేతలు

- నూకాలమ్మ తల్లి ఆలయ వ్యవహారంపై ఫిర్యాదు



ఎస్ఐ లక్ష్మీనారాయణకు ఫిర్యాదు చేస్తున్న మాజీ సర్పంచ్ లాలం లోవ, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

నాతవరం: నూకాలమ్మ తల్లి హుండీ ఆదాయాన్ని టీడీపీ నాయకులు సొంత అవసరాలకు వాడుకుంటున్నారని జిల్లేడుపూడి మాజీ సర్పంచ్ లాలం లోవ, గ్రామ పెద్దలతో కలిసి నాతవరం ఎస్ఐ డి.లక్ష్మీనారాయణకు మంగళవారం ఫిర్యాదు చేశారు. రెండు జిల్లాల భక్తులు పూజించే బుచ్చెంపేట నూకాలమ్మ తల్లి ఆలయాన్ని ఎం.ప్రభాకర్ చౌదరి నిర్మించారు. ఆయన గతేడాది అనారోగ్యంతో మరణించారు. అప్పట్నుంచి ఆలయం తాలుకా వ్యవహారాలు ఎవ్వరికీ అధికారికంగా అప్పగించలేదు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు అభ్యర్థన మేరకు రాష్ట్ర దేవదాయ శాఖలో విలీనం చేసేందుకు సంబంధిత అధికారులు రెండు పర్యాయాలు ఆలయాన్ని పరిశీలించి ప్రభుత్వానికి నివేదించారు. ఇంకా ఆమోదం రాకుండానే స్థానిక టీడీపీ నాయకులు ఇక్కడ హుండీలో కానుకలు ఎవ్వరికీ చెప్పకుండా వాడుకుంటున్నారు. పైగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చారు. వెంటనే వీటికి అడ్డుకట్ట వేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై ఎస్ఐ మాట్లాడుతూ ఉన్నతాధికారులతో చర్చించి చట్ట ప్రకారం చర్యలు చేపడతామన్నారు.

ఉద్యోగి అదృశ్యంపై ఫిర్యాదు



అలంక షణ్ముఖ అన్వేష్‌కుమార్

కశింకోట : తాళ్లపాలెం శివారు బంగారయ్యపేట గ్రామంలో 25 ఏళ్ల ప్రైవేటు పరిశ్రమ ఉద్యోగి కనిపించకపోవడంపై మంగళవారం కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎ. ఆదినారాయణరెడ్డి తెలిపారు. వివరాలివి. బంగారయ్యపేటకు చెందిన అలంక షణ్ముఖ అన్వేష్‌కుమార్ (25) పరవాడ వద్ద అరబిందో పరిశ్రమలో పని చేస్తున్నాడు. అతను సోమవారం ఉదయం బంగారయ్యపేటలోని తన ఇంటి నుంచి బయలుదేరి మాకవరపాలెం మండలం కోడూరు గ్రామానికి బియ్యం తేవడం కోసం వెళ్లాడు. అయితే అతను తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టు పక్కల, బంధువుల వద్ద విచారించారు. అయినా ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. అన్వేష్‌కుమార్ అన్న సాయి సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

- జిల్లా మలేరియా అధికారి వరహాలుదొర



చింతలపూడిలో దోమతెరలను పరిశీలిస్తున్న డీఎంవో వరహాలుదొర

దేవరాపల్లి: ప్రస్తుతం విస్తారంగా కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి వరహాలుదొర వైద్య సిబ్బందికి సూచించారు. మండలంలోని గిరిజన పంచాయతీ చింతలపూడిలో మంగళవారం వైద్య సిబ్బందితో కలిసి ఆయన ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. ఇంటి పరిసరాలలో లార్వాను పరిశీలించారు. నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతీ శుక్రవారం డ్రైడే పాటించడం ద్వారా లార్వా వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ తదితర జ్వరాల బారి నుంచి రక్షణకు దోమ తెరలను వినియోగించాలన్నారు. పంచాయతీలో ఇప్పటికే ఫీవర్ సర్వే చేపట్టామని, జ్వరాలు లేవని స్థానిక వైద్య సిబ్బంది వివరించారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటరమణ, సీహెచ్‌వో పి. ప్రసాదరావు, హెల్త్ సూపర్‌వైజర్ మహేష్, ఏఎన్ఎం లక్ష్మీదేవి, హెల్త్ అసిస్టెంట్ సిహెచ్. కృష్ణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు జీవన నైపుణ్యాలు దోహదం

- డీఈవో వెంకటలక్ష్మమ్మ



మాట్లాడుతున్న డీఈవో వెంకటలక్ష్మమ్మ

కశింకోట: విద్యార్థుల భవిష్యత్తును ఆనందమయం చేయడానికి జీవన నైపుణ్యాలు దోహదం చేస్తాయని డీఈవో ఎం. వెంకటలక్ష్మమ్మ తెలిపారు. కశింకోటలోని సెయింట్ జాన్స్ స్కూలులో వ్యాయామ, ఇతర ఉపాధ్యాయులకు రెండో రోజు నిర్వహిస్తున్న జీవన నైపుణ్యాల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ తీరును, వివిధ రకాల కృత్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల శారీరక ఆరోగ్యం, మానసిక వికాసానికి విద్యాభివృద్ధికి శిక్షణ దోహదం చేస్తుందన్నారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో విద్యార్థులకు బోధించి వారికి ఉపయోగపడేటట్లు కృషి చేయాలన్నారు. రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధనా సంస్థ అధ్యాపకురాలు హేమరాణి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కోర్సు సహాయ కోఆర్డినేటర్ గొట్టేటి రవి, ఎంఈవో చిట్టిబాబు, ప్రిన్సిపాల్ దీప, మ్యూజిక్ బస్సు జిల్లా కోఆర్డినేటర్ అశోక్‌కుమార్‌రాజు, రిసోర్స్ పర్సన్లు జె. మాధవి, అబ్దుల్ రెహమాన్, ఎస్.సుశీల, అప్పలరాజు, పీఈటీ సంఘం కార్యదర్శి కిరణ్ పాల్గొన్నారు.

ఆగస్టులో తాండవ నీటి విడుదల

- రైతులు వరి నారు సిద్ధం చేసుకోండి
- తాండవ ప్రాజెక్టు డీఈ స్వామినాయుడు



కల్వర్టు పనులను పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ డీఈ కృష్ణారావు, ప్రాజెక్టు డీఈ స్వామినాయుడు

నాతవరం: శిథిలమైన కాలువలను మరమ్మతులు చేసి శివారు ఆయకట్టుకు సైతం పుష్కలంగా నీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తాండవ ప్రాజెక్టు డీఈ జె.స్వామినాయుడు తెలిపారు. తాండవ కుడి కాలువ 8వ కిలోమీటరు వద్ద కృష్ణాపురం సమీపంలో రూ.39 లక్షలతో నిర్మిస్తున్న కల్వర్టు పనులను క్వాలిటీ డీఈ ఎ.కృష్ణారావుతో కలిసి మంగళవారం పరిశీలించారు. కల్వర్టు నిర్మాణానికి ఉపయోగించే ఐరన్, సిమెంట్ తదితర నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, పలు సూచనలు చేశారు. తాండవ కుడి, ఎడమ కాలువకు పలు ప్రాంతాల్లో చేస్తున్న అభివృద్ధి పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం డీఈ స్వామినాయుడు మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు ఆశించిన విధంగా కురియకపోవడంతో తాండవ ప్రాజెక్టులో నీటి మట్టం 369.5 అడుగులు మాత్రమే ఉందన్నారు. ఆ నీటిని ఆయకట్టుదారులు, ప్రజాప్రతినిధుల అభీష్టం మేరకు ఆగస్టు రెండవ వారంలో విడుదల చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. నీటిని విడుదల చేసే ముందు రెండు ప్రధాన కాలువల్లో పూడికను తొలగిస్తామన్నారు. అడపా దడపా కురుస్తున్న వర్షాలతో కాలువలో పలు చోట్ల నీరు చేరి, పూడిక తొలగించేందుకు ఇబ్బందిగా ఉందన్నారు. కాకినాడ జిల్లా కేఈ చిన్నయ్యపాలెం ప్రాంతంలో కాలువపై నిర్మించిన కల్వర్టు భారీ వర్షాలకు శిథిలం కావడంతో కల్వర్టును నిర్మిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆగస్టులో తాండవ నీటిని విడుదల చేయనుండటంతో, ఆయకట్టు పరిధిలో రైతులంతా వరినారు సిద్ధం చేసుకోవాలన్నారు. తాండవ నీటి విడుదల విషయంపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. ఆయన వెంట కేఈ చిన్నయ్యపాలెం, కోటనందూరు సెక్షన్ జేఈలు రవికుమార్, రమణ, నాగబాబు, కాంట్రాక్టరు నాగన్నదొర, సిబ్బంది పాల్గొన్నారు.

గుండె మార్పిడి శస్త్ర చికిత్సకు సాయం చేయరూ..



హైదరాబాద్‌లోని కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రామకృష్ణ

మునగపాక : అసలే నిరుపేద కుటుంబం. పూట గడవడమే కష్టం. ఆలాంటి కుటుంబంలో ఓ యువకుడి ఆరోగ్య పరిస్థితి దయనీయంగా మారింది. గుండె మార్పిడి శస్త్ర చికిత్స అవసరమైంది. లక్షలాది రూపాయల ఖర్చుతో కూడిన ఆపరేషన్ చేయాల్సి ఉంది. ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా మారడంతో ఏం చేయాలో తెలియక అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. వివరాలిలా ఉన్నాయి. మునగపాకకు చెందిన దొడ్డి రామకృష్ణ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. రామకృష్ణకు గుండె మార్పిడి శస్త్ర చికిత్స చేయాల్సి ఉంది. ఇందుకు రూ.35 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని వైద్యాధికారులు చెప్పడంతో రామకృష్ణ కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. తన కుమారుని వైద్యం కోసం సాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. రామకృష్ణ కుటుంబానికి సాయం అందించాలని అనుకునే వారు 7032655660 నంబరును సంప్రదించాలని కోరుతున్నారు.

25న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం

డాబాగార్డెన్స్: జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గొలగాని హరివెంకటకుమారి అధ్యక్షతన ఈ నెల 25న కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో 44 అంశాలతో పాటు మరికొన్ని టేబుల్ అంశాలు చర్చకు రానున్నాయి. వీటిలో ప్రధానమైనవి..

- నగరాన్ని పర్యావరణ హితంగా మార్చేందుకు ఎకో-వైజాగ్, ఎకో-ఫండ్, సొసైటీలు ఏర్పాటు చేసి కార్యకలాపాలు అమలు చేసేందుకు మేయర్ ముందస్తు ఆమోదం, ధ్రువీకరణపై చర్చ సాగనుంది.
- జోన్-2 పరిధి 12వ వార్డు ఆరిలోవలోని సూర్యతేజానగర్, శ్రీకాంత్‌నగర్ జంక్షన్లను రూ.1.46కోట్లతో అభివృద్ధి..
- ప్రజారోగ్య విభాగంలో ఏర్పడిన 482 ఔట్‌సోర్సింగ్ పారిశుధ్య కార్మికుల ఖాళీలను నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయడం..
- 2021-26 సంవత్సరాలకు అమృత్ 2.0 పథకం కింద కేంద్ర ప్రభుత్వ విధి విధానాలు అనుసరించి.. అమృత్ 2.0 నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు, యూఎల్‌బీ నిధులతో పలు పనులు మంజూరు..
- రూ.1.92కోట్లతో సింహాచలం 1వ ఘాట్‌రోడ్డు నుంచి పాత గోశాల జంక్షన్ వరకు రోడ్డుకు తూర్పు వైపున వరద నీటి కాలువ నిర్మాణం..
- రూ.1.93కోట్లతో జోన్-2 పరిధి 11వ వార్డు జీవీఎంసీ కల్యాణ మండపం(ఆరిలోవ దుర్గాలమ్మ గుడి) మొదటి, రెండవ అంతస్తు నిర్మాణం
- జోన్-3 పరిధి 21వ వార్డు పాండురంగాపురంలో పాత షాపింగ్ కాంప్లెక్స్ స్థానంలో రూ.1.99 కోట్లతో జీవీఎంసీ ఆధునిక అతిథి గృహం నిర్మాణం..
- రూ.70 లక్షలతో అనకాపల్లి పట్టణం ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడాకారిణులకు డార్మిటరీ నిర్మాణం..
- మురుగు నీరు సముద్రంలోకి వెళ్లకుండా పలు బీచ్‌ల్లో తగిన చర్యలు చేపట్టడం..
- జోన్-3 పరిధి ఆర్కే బీచ్ జంక్షన్ నుంచి కైలాసగిరి రోప్‌వే వరకు రూ.1.86 కోట్లతో ల్యాండ్ స్కేప్డ్ సెంట్రల్ మీడియన్‌కు ఎంఎస్ గ్రిల్స్ అమర్చడం..
- జోన్-8 పరిధి 92వ వార్డు వెంకటాపురం మూడు ఆలయాల కూడలి నుంచి రైల్వే బ్రిడ్జి వరకు ఎల్‌జీ పాలీమర్స్ ప్రహరీ ఆనుకుని వరద నీటి కాలువ నిర్మాణానికి అదనపు మొత్తం మంజూరు..
- జోన్-5 పరిధి 41వ వార్డు కాన్వెంట్ జంక్షన్ కూడలి నుంచి జ్ఞానాపురం వద్ద ఫ్లైఓవర్ వరకు బీఆర్‌టీఎస్ రోడ్డు తారు, పిక్క మిశ్రంతో పునఃనిర్మాణంతో పాటు పరిపాలన, పబ్లిక్ వర్క్స్, పలు అభివృద్ధి పనుల ఆమోదానికి సభ్యులు చర్చించనున్నారు.

పాడిరైతులకు ప్రభుత్వ రాయితీలు

- పశువైద్య శిబిరాలను పరిశీలించిన జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ అధికార బృందం



పశువైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న అధికార బృందం

యలమంచిలి: పాడి రైతులకు సంపూర్ణ మిశ్రమ దాణా, పశుగ్రాస విత్తనాలు, గడ్డి కత్తిరించే యంత్రాలు ప్రభుత్వం రాయితీపై అందిస్తుందని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ అధికార బృందం తెలిపింది. స్థానిక మున్సిపాలిటీలోని పెదపల్లి, మంత్రిపాలెం గ్రామాల్లో ఉచిత మెగా పశు వైద్య శిబిరాలను మంగళవారం పరిశీలించింది. దిమిలి, ఏటికొప్పాక పశువైద్యాధికారులు గౌతమ్‌వర్మ, దేవరాజు, జిల్లా రిసోర్స్ పర్సన్ డాక్టర్ పి.భానుబాబు బృందంగా పాల్గొన్నారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, రిలయన్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాల్లో పశువులకు చూడు వీర్య నిర్ధారణపై రైతులకు సూచనలు, సలహాలు అందజేశారు. 25 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి ఖనిజ లవణ మిశ్రమం, ఇతర మందులు పంపిణీ చేశారు. యలమంచిలి ఏరియా పశువైద్యాధికారి పద్మజ మాట్లాడుతూ ఏడాదికి ఒక దూడ వల్ల కలిగే లాభాలను వివరించారు. పెయ్య దూడల ఉత్పత్తి పథకం ద్వారా చూడు కట్టిన పశువులకు పరీక్షలు నిర్వహించామన్నారు. 26 పశువులకు చూడు పరీక్షలు, 14 పశువులకు పేడ పరీక్షలు చేశామన్నారు. రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తిరుమలరావు, పెదపల్లి పశుమిత్రలు పాల్గొన్నారు.

ఆకుమడుల్లో పొడ తెగులును అరికట్టండి

- పలు గ్రామాల్లో కేవీకే శాస్త్రవేత్తల బృందం పరిశీలన



పొడతెగులు సోకిన ఆకుమడి

బుచ్చెయ్యపేట: వరి ఆకుమడుల్లో పొడ తెగులును ఆదిలోనే అరికట్టాలని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. రాజ్‌కుమార్ రైతులకు సూచించారు. మంగళవారం కేవీకే శాస్త్రవేత్తల బృంద సభ్యులు కొమళ్లపూడి, పొట్టిదొరపాలెం, రావికమతం తదితర గ్రామాల్లో వరి ఆకుమడులను పరిశీలించి తగిన సూచనలు, సలహాలు అందించారు. ప్రస్తుతం వాతావరణం మారి వర్షాలు కురిసి, మబ్బులు వేయడంతో వేడి శాతం తగ్గి తేమ శాతం పెరిగిందన్నారు. 90 శాతం కన్న ఎక్కువగా తేమ ఉండటం వల్ల వరి ఆకుమడులను పొడ తెగులు ఎక్కువగా ఆశిస్తుందన్నారు. దీని నివారణకు రెండు మిల్లీలీటర్లు హెక్సాకొనజోల్ లేదా మిల్లీలీటరు ప్రొపికోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి ఆకుమడంతా తడిచేలా మందును పిచికారీ చేయాలని సూచించారు. ఆకుమడుల్లో నత్రజని ఎరువును తగ్గించి వేయాలన్నారు. ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ కె. శంకరావు, సస్యరక్షణ శాస్త్రవేత డాక్టర్ ఎస్. కిశోర్ కుమార్ పాల్గొన్నారు.

'తానా' ఫౌండేషన్ ట్రస్టీగా సతీష్



మహారాణిపేట: అమెరికా లోని ప్రతిష్టాత్మక 'తానా' ఫౌండేషన్ ట్రస్టీగా సతీష్ మేకా నియమితులయ్యారు. నాలుగేళ్ల పాటు ఆయన ఆ పదవిలో ఉంటారు. ఈ పదవికి ఎంపిక చేసిన తానా బోర్డు ఆఫ్ డైరెక్టర్స్‌తో పాటు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ సతీష్ ఈ సందర్భంగా ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. సతీష్ ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థుల మెరుగైన చదువు కోసం 25కు పైగా డిజిటల్ క్లాస్ రూంలు ఏర్పాటు చేశారు. క్యాన్సర్ నివారణ, అవగాహనపై బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి , గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్‌తో కలిసి వందకు పైగా వైద్యశిబిరాలు నిర్వహించారు. సతీష్ పదోతరగతి వరకూ విశాఖలోని జ్ఞానాపురంలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో, ఇంటర్మీడియట్ పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ,డిగ్రీ ,పీజీ విశాఖలోనే చదువుకున్నారు. రెండు దశాబ్దాల క్రితం అమెరికా వెళ్లి స్థిరపడ్డారు.

క్లుప్తంగా

జగనన్న సురక్ష నేడు

కశింకోట: కశింకోట పంచాయతీ కార్యాలయంలో 1, 3 సచివాలయాల పరిధి జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కానుందని వి.వి.రవికుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ కలగా లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో 11 అంశాలకు సంబంధించిన ధ్రువపత్రాలను దరఖాస్తుదారులకు అందించనున్నట్టు వెల్లడించారు. 2, 4 సచివాలయాల పరిధిలో ఈ నెల 21న జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

8 మందికి కంటి శస్త్ర చికిత్సలు



మందులు అందిస్తున్న వైద్యుడు మల్లేశ్వరరావు

అనకాపల్లిటౌన్: స్థానిక రోటరీ కంటి ఆస్పత్రిలో మంగళవారం 8 మందికి నేత్ర శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు ఆస్పత్రి వైద్యుడు మల్లేశ్వరరావు తెలిపారు. ఈ నెల 17న ఆస్పత్రిలో 42 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించగా 8 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేసినట్టు పేర్కొన్నారు. శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు అందజేశారు.

రెండో సెమిస్టర్ పుస్తకాల పంపిణీ



ఎండీయూ వాహనాల్లో పాఠ్య పుస్తకాలను తరలిస్తున్న సిబ్బంది

కశింకోట: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు రెండో సెమిస్టర్ పుస్తకాలను పంపిణీ చేసినట్లు ఎంఈవో కేఎస్ఎన్ మూర్తి మంగళవారం తెలిపారు. 1వ తరగతి నుంచి 10 వరకు చదివే విద్యార్థులకు సంబంధించిన 14,062 పాఠ్య పుస్తకాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎండీయూ(కోటా బియ్యం అందించే) వాహనాల ద్వారా తరలించినట్టు పేర్కొన్నారు. వీటిని 59 ప్రభుత్వ స్కూళ్లకు సరఫరా చేశామన్నారు. ఎంఐఎస్ కృష్ణ, సిబ్బంది పర్యవేక్షించారు.

రామన్నపాలెంలో బోరు పనులు ప్రారంభం



బోరు పనుల్ని ప్రారంభిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని రామన్నపాలెంలో మంగళవారం జల్‌జీవన్ పథకంలో బోరు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సర్పంచ్ డ్రీమ్స్ నాయుడు కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి సినిమాలు

బేబి	: రాజా
మహావీరుడు	: సత్యనారాయణ స్క్రీన్-1
ఆదిపురుష్	: సత్యనారాయణ స్క్రీన్-2
రంగబలి	: షిర్డిసాయి
మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు)	: పర్తిసాయి
నాయకుడు	: వెంకటేశ్వర
భాగ్ సాలే	: శ్రీసత్య
సామజవరగమన	: రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్: జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 36 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-3 యూనిట్లు, ఏ నెగిటివ్-1 యూనిట్, బీ పాజిటివ్-25 యూనిట్లు, ఓ పాజిటివ్-5 యూనిట్లు, ఏబీ పాజిటివ్-2 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయ బ్లడ్‌బ్యాంకు ప్రతినిధి గంగయ్య(9848418400)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లిటౌన్: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా మంగళవారం మంది 325 గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారికి 229 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ(9441108144)ని సంప్రదించవచ్చు.

సంక్షేమానికి భరోసా.. జగనన్న సురక్ష



నరసింగబిల్లిలో ధ్రువపత్రాలు అందిస్తున్న మంత్రి అమర్‌నాథ్(ఫైల్)



చింతలపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైన ప్రజలు

మండల, జిల్లా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అగత్యం లేదు. సిబ్బంది చేతులు తడపాలేమోనన్న భయం లేదు. అదనంగా ఏ పత్రాలడుగుతారో.. దరఖాస్తు పరిష్కారానికి ఎన్ని రోజులు చేస్తారోనన్న చింతలేదు. మనకు కావాల్సిన ధ్రువపత్రాలేంటో చెప్తే చాలు. ఇంటి వద్దకే వలంటీర్ వస్తారు. వారే జగనన్న సురక్ష యాప్‌లో వివరాలు నమోదు చేస్తారు. వారం రోజుల్లోపే కావాల్సిన ధ్రువపత్రాన్ని మన చేతికిస్తారు. జగనన్న సురక్ష కార్యక్రమం మండలంలో ఉద్యమంలా సాగుతోంది.

- మండలంలో ఇప్పటి వరకు 8,625 మందికి లబ్ధి
- ఉద్యమంలా కొనసాగుతున్న జగనన్న సురక్ష

కశింకోట : మండలంలో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ప్రజలకు కార్యక్రమం పట్ల పూర్తి అవగాహన రావడంతో అనూహ్యంగా ఆదరణ పెరిగింది. ఇప్పటికే ముప్పావు వంతుకు పైగా సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. 8,625 ధ్రువపత్రాలను అందించారు. మిగిలిన సచివాలయాల్లో కూడా కార్యక్రమాన్ని నిర్వహించి, సత్వరమే ధ్రువపత్రాలు మంజూరు చేసేలా చురుగ్గా సన్నాహాలు చేస్తున్నారు.

16 సచివాలయాల్లో పూర్తి

మండలంలో 20 సచివాయాలున్నాయి. వాటి పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభానికి వారం రోజుల ముందే సచివాలయ అధికారులు, సిబ్బంది, గ్రామ వలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన జనన, మరణ, కుల, ఆదాయ, నివాస, సీసీఆర్సీ, రేషన్ కార్డ్ డివిజన్, హౌస్ హోల్డ్ డివిజన్ తదితర 11 రకాల ధ్రువపత్రాలపై అవగాహన కల్పించారు. ప్రజలకు కావలసిన అవసరాలు తెలుసుకున్నారు. అక్కడికక్కడే జగనన్న సురక్ష యాప్‌లో వివరాలను నమోదు చేశారు. వారం రోజుల వ్యవధిలో సచివాలయ పరిధి గ్రామాల్లోనే సమావేశాలను ఏర్పాటుచేశారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగానే దరఖాస్తుదారులకు సంబంధిత ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. మంగళవారానికి 16 సచివాలయాల్లో కార్యక్రమాన్ని పూర్తి చేశారు. మరో నాలుగు సచివాలయాల పరిధిలో మాత్రమే శిబిరాలను నిర్వహించాల్సి ఉంది. పైసా ఖర్చు లేకుండా, దైనందిన పనులు వదిలేసి తిరగక్కర్లేకుండా ఇంటి వద్దకే పత్రాలు అందించడంపై లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ధ్రువపత్రాల పంపిణీ తీరు

రాష్ట్ర వ్యాప్తంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జగనన్న సురక్ష గ్రామ సభల్ని ఈ నెల 1న ప్రారంభించిన విషయం తెలిసిందే. అదే రోజు మండలంలోని ఈ.చౌడువాడ, తీడ సచివాలయాల్లో సురక్ష శిబిరాలను నిర్వహించారు. తీడలో 440, ఈ.చౌడువాడలో 319 ధ్రువపత్రాలను ఎంపీపీ కలగా లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు అందజేశారు. రెండో రోజు నరసింగబిల్లిలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి, ఆయన చేతుల మీదుగా 436 మందికి ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. అదే రోజు జి.భీమవరంలో 649 మందికి పత్రాలు అందించారు. అనంతరం వరుసగా నూతలగుంటపాలెంలో 522, తాళ్లపాలెం-1లో 443, అచ్చెర్లలో 905, తాళ్లపాలెం-2లో 263, ఏఎస్ పేటలో 764, చింతలపాలెంలో 633, ఉగ్గినపాలెంలో 684, జమాదులపాలెంలో 613, వెదురుపర్తిలో 560, తేగాడలో 736, కొత్తపల్లిలో 404, బయ్యవరంలో 254 ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. వీటిలో అత్యధికంగా కుల, ఆదాయ ధ్రువపత్రాలున్నాయి.

ఈబీసీ కోసం నిరీక్షణ ముగిసింది



జగనన్న సురక్ష కార్యక్రమంలో ఈబీసీ ధ్రువపత్రం అందించారు. ఎంతో కాలంగా ఈబీసీ కోసం ప్రయత్నిస్తున్నాం. గతంలో దరఖాస్తు చేసినా రాలేదు. జగనన్న సురక్షలో దరఖాస్తు చేశా. ఎలాంటి రుసుము తీసుకోలేదు. వారంలోపే ఈబీసీ సర్టిఫికెట్ చేతికి వచ్చేసింది. ఎంతోఆనందంగా ఉంది. ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం జగన్‌కు కృతజ్ఞతలు.

-పి.వి.రాధాకుమారి, జెట్టపురెడ్డితుని

నాలుగు సచివాలయాలే పెండింగ్

మండలంలోని 16 సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఇప్పటికే పూర్తి చేశాం. ఇంటింటి సర్వేలో గుర్తించిన మేరకు సర్టిఫికెట్లు అందించాం. మిగిలిన 4 సచివాలయాల్లో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. సచివాలయ అధికారులు, సిబ్బంది, గ్రామ వలంటీర్లు ప్రజలకు కావలసిన ధ్రువపత్రాల జారీకి సర్వే చేస్తున్నారు.

-వి.వి.రవికుమార్, ఎంపీడీవో, కశింకోట

మళ్లీ సీఎంగా జగన్‌ను గెలిపిద్దాం

- ధ్రువపత్రాల పంపిణీలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దిలీప్‌కుమార్



లబ్ధిదారునికి ధ్రువపత్రం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దిలీప్‌కుమార్

అనకాపల్లిటౌన్ : జగనన్న సురక్ష కార్యక్రమానికి ఊరూరా మంచి స్పందన వస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్ తెలిపారు. స్థానిక ఏఎంసీ కాలనీ సచివాలయంలో 82వ వార్డు పరిధి 3, 4 సచివాలయాల లబ్ధిదారులకు మంగళవారం ధ్రువపత్రాల పంపిణీ జరిగింది. పట్టణ సచివాలయాల కన్వీనర్ కొణతాల మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న దిలీప్‌కుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది విద్యార్థులు ధ్రువపత్రాల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అగత్యం లేకుండా జగనన్న సురక్షలో 11 రకాలైన ధ్రువపత్రాలను ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఇబ్బందుల పడకూడదని అన్ని విధాలా కృషి చేస్తున్నారని కొనియాడారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 98 శాతం అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గత పాలకులు ఎన్నికల్లో గెలిచిన తరువాత మళ్లీ కనిపించేవారు కాదని, నేటి పాలనలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగన్‌ను గెలిపించుకుని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసే బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. వార్డులో రూ.4 కోట్లతో వివిధ రకాలైన అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. అనంతరం 800 మందికి వివిధ రకాలైన ధ్రువపత్రాలను అందించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్, ఎన్టీఆర్ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, డీటీ వై.శ్రీరామమూర్తి, జీవీఎంసీ ఈఈ చిరంజీవి, ఏపీడీ వి.కె.దొర, ప్రభుత్వశాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారథులు, వైఎస్సార్‌సీపీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు వీవీ రమణ

అనకాపల్లిటౌన్: రైతుల ఆరాధ్యదైవం, మాజీ పార్లమెంట్ సభ్యుడు స్వర్గీయ వీవీ రమణ 45వ వర్ధంతి సందర్భంగా గవరపాలెం వి.వి.రమణ రైతు భారతి కల్యాణమండపంలో మంగళవారం రమణ చిత్రపటానికి మాజీ మున్సిపల్ చైర్మన్ మళ్ల సాంబశివరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవర కులస్తులను బీసీ-డీలో చేర్పించిన ఘనత రమణకే దక్కిందన్నారు. రైతుల కోసం అహర్నిశలు కృషిచేసి రైతు బాంధవుడు అనిపించుకున్న వ్యక్తి అని రమణను కీర్తించారు. అనకాపల్లి వ్యవసాయదారుల సంఘం ఉపాధ్యక్షుడు విల్లూరి పైడారావు మాట్లాడుతూ రమణ మరణించి 45 సంవత్సరాలైనా, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని సూచించారు.

మండలంలో తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ ఇక్కడ నుంచి తరలిపోతున్న సమయంలో రైతుల భాగస్వామ్యంతో సహకార చక్కెర కర్మాగారంగా అభివృద్ధి చేసి, ఎంతో మందికి ఉపాధి కల్పించారని తెలిపారు. కార్యక్రమంలో రైతులు విల్లూరి లక్ష్మణరావు, రామునాయుడు, రామచంద్రరావు, శివసూర్యనారాయణ, నానాజీ, కర్రి దివాకర్, భీశెట్టి కృష్ణఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ముఠా కార్మికుల సంక్షేమానికి చట్టం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు

అనకాపల్లి రూరల్: ప్రజలకు అవసరమైన కీలక సేవలందించే ముఠా కార్మికుల సంక్షేమానికి సమగ్ర చట్టం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన జిల్లా ముఠా కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పౌరసరఫరాల శాఖ గొడౌన్లు, బెవరేజస్ కార్పొరేషన్, వ్యాపార సముదాయాల్లో పనిచేస్తున్న వందలాది ముఠా కార్మికుల రక్షణకు సరైన చట్టాలు లేవని, వారి సంక్షేమం దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర చట్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వివిధ రకాల సరకుల లోడింగ్, అన్‌లోడింగ్ సమయంలో ప్రమాదాలు చోటు చేసుకుంటే కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఠా కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాల తర్వాత కార్మికుల జీవితాలు దుర్భరంగా ఉంటున్నాయని, వారికి పింఛన్, గ్రాట్యుటీ, జీవిత, ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాలను కోరారు. డిమాండ్ల పరిష్కారం కోసం దశల వారీగా పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు నేతలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజన్నపస సత్తిబాబు, బర్ల రమణ, కాపుశెట్టి అప్పారావు, నానాజీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు సత్వర వైద్య సేవలందించండి



అత్యవసర విభాగంలో వైద్యురాలితో మాట్లాడుతున్న రామ్మూర్తి

అనకాపల్లిటౌన్: వర్షా కాలంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్యసేవలు అందించాలని ఎన్టీఆర్ వైద్యాలయం అభివృద్ధి కమిటీ డైరెక్టర్ డాక్టర్ జి.రామ్మూర్తి సూచించారు. సోమవారం రాత్రి ఆస్పత్రిలో వివిధ విభాగాలను పరిశీలించిన ఆయన, అక్కడ రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల రోగులు ఎక్కువగా ప్రభుత్వ ఆస్పత్రికి వస్తారని, అలాంటి వారికి సత్వర సేవలందించి, రోగుల మన్ననలతోపాటు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అత్యవసర విభాగంలో రాత్రి సమయంలో ఇద్దరు వైద్యుల పర్యవేక్షణ ఉంటుందని ఆస్పత్రి వర్గాలు ఆయనకు తెలిపాయి. వర్షాలు పడుతున్న కారణంగా ప్రజలు వ్యాధుల బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రోగితోపాటు మరో వ్యక్తిమాత్రమే ఆస్పత్రికి రావాలని సూచించారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యుడు గోపీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

వసతి గృహాల్లో సౌకర్యాలు పెంచాలని ధర్నా



కలెక్టరేట్ వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న విద్యార్థులు

తుమ్మపాల: ప్రభుత్వ కళాశాలలు, వసతి గృహాల్లో విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు కలెక్టరేట్ వద్ద మంగళవారం ధర్నా చేశారు. జిల్లాలో శిథిలావస్థలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలకు మరమ్మతులు చేపట్టి, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఫణీంద్రకుమార్ డిమాండ్ చేశారు. నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జువాలజీ, బోటనీ సబ్జెక్టులకు అవకాశం కల్పించాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టళ్లలో మెస్ చార్జీలను పెంచి, విద్యార్థులకు మంచి భోజనం అందించాలన్నారు. అనంతరం విద్యార్థుల సమస్యలపై డీఆర్వో వెంకటరమణకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వియ్యపు రాజు, ఏఐఎస్ఎఫ్ సహాయ కార్యదర్శి సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు నివారించాలి



నాగులాపల్లిలో రహదారి భద్రతా ర్యాలీ ప్రారంభిస్తున్న ఎస్ఐ అలీ

మునగపాక : ప్రతి వాహనదారుడు ప్రమాదాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ మహమ్మద్ అలీ షరీఫ్ కోరారు. రహదారి భద్రత కార్యక్రమంలో భాగంగా వెలుగు ఆధ్వర్యంలో నాగులాపల్లిలో మంగళవారం ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్ తగదన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం సరికాదన్నారు. వెలుగు ఏపీఎం కొండమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఎల్‌డీవో మంజులావాణి, తహసీల్దార్ ప్రకాశరావు, ఎంపీడీవో మన్మథరావు, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ చిందాడ దేవి, సచివాలయాల మండల కన్వీనర్ పొలిమేర గణేష్, ఎంపీటీసీ మళ్ల కాశీసురేష్,పార్టీ నేతలు బొడ్డేడ బుజ్జి, పెంటకోట జ్యోతి పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాలు సత్వరం పూర్తి చేయాలి

ఎస్.రాయవరం : గ్రామాల్లో నిర్మాణ దశలో ఉన్న సచివాలయ, రైతు భరోసా, వెల్‌నెస్ కేంద్రాలు సెప్టెంబర్ 15 నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని నర్సీపట్నం డివిజన్ ఈఈ వి.ఎస్.నాగేష్‌బాబు అన్నారు. తిమ్మాపురం, గుడివాడ, గెడ్డపాలెం, జేవీపాలెం తదితర గ్రామాల్లో మంగళవారం ఈఈ పర్యటించారు. నిర్మాణ దశలో ఉన్న భవనాలు పరిశీలించి, నిర్మాణ వేగం పెంచాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన భవనాలకు ప్రభుత్వం బిల్లులు కూడా సకాలంలో చెల్లిస్తోందని చెప్పారు. డివిజన్ పరిధిలో 420 భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయని ఇప్పటికే 153 భవనాలు ప్రారంభించామన్నారు. ఈ పరిశీలనలో ఈఈ వెంట మండల ఏఈ దుర్గా శంకర్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

అచ్యుతాపురం(అనకాపల్లి): విద్యార్థులు లక్ష్యాలను ఏర్పరచుకొని ఉన్నత శిఖరాలు సాధించే దిశగా శ్రమించాలని అచ్యుతాపురం సీఐ మురళీధర్‌రావు అన్నారు. అచ్యుతాపురం మండలంలోని అచ్యుతా జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. క్రమశిక్షణ, మంచి నడవడికతో మెలగాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, గురువులను గౌరవించాలని అన్నారు. తనను తాను సంస్కరించుకోలేని వాడు, ఎవరినీ సంస్కరించలేడని తెలిపారు. చెడు అలవాట్లు, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని తెలిపారు. కరస్పాండెంట్ శేషగిరిరావు, కళాశాల ప్రిన్సిపాల్ రాజాన సత్యనారాయణ, కళాశాల ఇన్‌ఛార్జ్ పద్మావతి పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు అభినందన



ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

కశింకోట: స్థానిక డీపీఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ట్రిపుల్ ఐటీలకు ఎంపికైన నలుగురు విద్యార్థులకు దాతలు మంగళవారం నగదు బహుమతులు అందించి, అభినందించారు. నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎంపికైన కొవ్వాడ మోక్షిత, దోకుల బిందు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి ఎంపికైన రాకేష్, కౌసక్ సుల్తానాలకు ఉపాధ్యాయులు వీఎస్ఎన్ మూర్తి, గుల్లపల్లి వెంకటేశ్వర్లు కలిసి రూ.1,116 చొప్పున నగదును హెచ్ఎం ఎంఆర్‌వీ అప్పారావు చేతుల మీదుగా అందించారు. వీరు భవిష్యత్తులో మరింతగా రాణించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలషించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, నాగేశ్వరరావు, అప్పారావు, శర్మ, సూర్యారావు, ఆనంద్, రవి, మణీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందన



విజేతలతో ప్రిన్సిపాల్ సీతాలక్ష్మి

పరవాడ: శ్రీకాకుళంలో రాష్ట్ర వుషు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించిన వుషు (చైనీస్ మార్షల్ ఆర్ట్స్) సబ్ జూనియర్, జూనియర్ పోటీల్లో పి.బోనంగి సంస్కృతి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు పతకాల పంట పండించారు. సబ్ జూనియర్ విభాగంలో యువరాజ్‌సింగ్ 48 కిలోల విభాగంలో వెండి, నిత్య శ్రీ 52 కిలోల విభాగంలో కాంస్య, జూనియర్ విభాగంలో షాగూన్ పాత్రో48 కిలోల విభాగంలో బంగారు, హిమనిషి పార్మర్ 45 కిలోల విభాగంలో బంగారు, అర్పిత పాత్రో 52 కిలోల విభాగంలో వెండి, సాత్విక్ సిద్ధార్థ 52 కిలోల విభాగంలో కాంస్య పతకాలు సాధించారని పాఠశాల స్పోర్ట్స్ డైరెక్టర్ జి.మధుబాబు చెప్పారు. పతకాలు సాధించిన విద్యార్థులను మంగళవారం ప్రిన్సిపాల్ ఎస్.సీతాలక్ష్మి అభినందించారు.

ఆదర్శంగా మూలపేట



భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ గంగప్పలనాయుడు

మునగపాక: మూలపేట గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ బీశెట్టి గంగప్పలనాయుడు పేర్కొన్నారు. గ్రామంలోని దివంగత నేత రాజన్న విగ్రహం నుంచి ఏటి కాలువలోకి వెళ్లేందుకు వీలుగా గతంలో కాలువ ఉండేది. పదేళ్ల క్రితం కాలువ పూడికపోవడంతో గ్రామంలోని మురుగునీరు ప్రవహించడం లేదు. దీంతో సర్పంచ్ గంగప్పలనాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో భాగంగా పైప్‌ల ఏర్పాటు పనులు మంగళవారం చేపట్టారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సత్యనారాయణ,గోవిందరావు, వరలక్ష్మి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రికార్డులు పక్కాగా ఉండాలి



సమావేశంలో వర్తకులతో మాట్లాడుతున్న డీఎస్పీ సత్యనారాయణ

పరవాడ: యాసిడ్ వ్యాపారులు రికార్డులు పక్కాగా నిర్వహించాలని పరవాడ డీఎస్పీ కేవీ సత్యనారాయణ సూచించారు. యాసిడ్ దాడుల నివారణ అన్న అంశంపై యాసిడ్, కెమికల్, బంగారం, మెడికల్ దుకాణాల వ్యాపారులతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడారు. నేరస్తులకు యాసిడ్ దొరికే పరిస్థితులను కఠినతరం చేయడం ద్వారా యాసిడ్ దాడులను అరికట్టవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. యాసిడ్ వినియోగం, వ్యాపారంలో కచ్చితమైన రికార్డులు పాటించాలని సత్యనారాయణ సూచించారు. కార్యక్రమంలో సీఐ పి.ఈశ్వరరావు, ఎస్ఐ సిరపరపు సురేష్, వ్యాపారులు, ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ



మొక్క నాటుతున్న సురేష్‌రాజ్ తదితరులు

సబ్బవరం: మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్ రాజ్ అన్నారు.మండలంలోని ఆరిపాక ధర్మకోనేరు చుట్టూ సర్పంచ్ పాలిశెట్టి పార్వతి ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపు నిచ్చారు. కోనేరు ఆధునికీకరణలో భాగంగా గట్టుపై సుమారు 50 మొక్కలు నాటినట్టు తెలిపారు. గ్రామ పెద్దలు ఎస్‌పీ రాజు, మహలక్ష్మినాయుడు, బండారు వెంకట రమణ,శరగడం శ్రీను,మజ్జి రాము,బుద్ద చంద్రశేఖర్,వెన్నల అప్పలనాయుడు, అదపురెడ్డి పైడంనాయుడు, కొల్లి శ్రీను పాల్గొన్నారు.

నేడు సబ్బవరంలో 'జగనన్న సురక్ష'

సబ్బవరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం మండలంలోని సబ్బవరం -1,సబ్బవరం-2 సచివాలయాల్లో బుధవారం నిర్వహించనున్నట్లు మండల జేసీఎస్ కన్వీనర్ సబ్బవరపు ముత్యాలనాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే గ్రామ సభలో ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఆయా సచివాలయాల పరిధిలోని గ్రామస్తులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.